నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

బుధవారం
22 మే 2024
పేజీలు 8

ప్రకాశం
బాపట్ల


# వెన్నుపోటు.. దరిచేర్చేనా?!



- కందుకూరు టిడిపి అభ్యర్థి నాగేశ్వరరావుకు రాజకీయంగా వెన్నుపోట్లు
- ఆయన ఓటమి కోసం కుయుక్తులు పన్నిన సొంత పార్టీ వర్గీయులు
- చంద్రబాబు, లోకేష్ చెప్పినా సహకరించని సీనియర్, జూనియర్
- జూనియర్ తన అనుచరులతో పక్కాగా మోసం చేశారని పార్టీలో తీవ్ర చర్చ
- ఓట్లు వేయవద్దని ఓ మహిళా నాయకురాలి ప్రచారం
- వెన్నుపోటు వర్గంతో భాగస్వామ్యమైన కొందరు రాష్ట్ర పదవుల్లో ఉన్న నాయకులు
- కందుకూరులో టిడిపి ఓడాలి.. రాష్ట్రంలో అధికారం రావాలి
- వైకాపా నాయకులకు రక్షణగా టిడిపి వెన్నుపోటుదారులు
- అయోమయంలో కందుకూరు నియోజకవర్గ టిడిపి క్యాడర్
- వెన్నుపోట్లతో ఐఎన్ఆర్ నెగ్గేనా?

**ఆ నియోజకవర్గంలో రాజకీయాలకు అతను చాలడు అన్నారు.. ఆర్థిక బలం లేదని ప్రచారం చేశారు.. ప్రజల మద్దతు కష్టమన్నారు.. కానీ అన్నింటిని జయించాడు.. అధినేత మెచ్చి టిక్కెట్ ఇచ్చి ఎన్నికల్లో పోటీ చేయించారు.. ఎన్నో కష్టనష్టాలను ఒడిదుడుకులను ఎదుర్కొని ప్రజల మనిషిగా గుర్తింపు పొందిన ఆ నాయకుడికి ఎన్నికల్లో సొంత పార్టీకి చెందిన నాయకులు వెన్నుపోటు పొడవడం క్యాడర్‌ను కలవరపెడుతుంది.. సీనియర్ నాయకులు, రాష్ట్ర, పార్లమెంట్ స్థాయిలో పదవులు ఉన్న సొంత పార్టీ నాయకులు ఆ అభ్యర్థిని ఓడించి, వైకాపాకు మేలు చేసేందుకు చేసిన ప్రయత్నాలు ఇప్పుడు ఆ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మనుగడను ప్రశ్నార్థంగా మిగిల్చింది... కందుకూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ఓటమి కోసం సొంత పార్టీ వర్గీయులు చేసిన కుయుక్తులకు ఆ పార్టీ క్యాడర్ ఆందోళన చెందే పరిస్థితులు నెలకొన్నాయి.**



సూర్యప్రతినిధి, ఒంగోలు

తెలుగుదేశం కందుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యర్థి కంటే సొంత పార్టీలోని వారితోనే అధిక సమయం పోరాడాల్సి రావడంతో కందుకూరులో టిడిపి గెలుపు ప్రశ్నార్థంగా మారింది. ఇన్‌చార్జ్ బాధ్యతలను స్వీకరించిన ప్పటి నుంచి ఇంటూరి నాగేశ్వర రావుపై ఆ పార్టీకి చెందిన పలువురు నేతలు బాహాటంగానే వ్యతిరేకతను వ్యక్తపరుస్తూ వచ్చారు. ఈక్రమంలో పార్టీని గాడిలో పెట్టి పార్టీ వర్గీయు లంతా నాగేశ్వరరావు ఆధ్వర్యంలోనే పని చేయాలని పార్టీ అధిష్టానం ఆదేశించినా పట్టించుకోకుండా వర్గపోరుకు దారి తీశారు. ఒక వైపు నాగేశ్వరరావు పార్టీ ఆదేశాలకు అనుగుణంగా నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుంటూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కృషి చేస్తుంటే మరో వైపు నాగేశ్వరరావును ఇమేజ్‌ను తగ్గించేలా సొంత పార్టీలోని కొందరు సీనియర్లు, రాష్ట్ర, పార్లమెంట్ హెూదాలో పదవులు పొందిన వ్యక్తులు పనిచేస్తూ వచ్చారు. దీంతో కందుకూరు నియోజకవర్గంలోని టిడిపి క్యాడర్‌లో గందరగోళానికి సదరు నాయకులు నిత్యం ఆజ్యం పోస్తూ తమ ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు.

### ఐఎన్ఆర్ ఓటమి కోసం విశ్వప్రయత్నం

ఎన్నికలు సమీపించడంతో టికెట్‌ను ఇంటూరి నాగేశ్వరరావుకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన తరువాత కూడా వర్గాలను ఏర్పాటు

మిగతా 3లో

### ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలు తు.చ
## తప్పకుండా పాటించాలి: కలెక్టర్

బాపట్ల మేజర్ న్యూస్: ఓట్ల లెక్కింపు కేంద్రాలలో ఈసీఐ మార్గదర్శకాల మేరకు అధికారులు ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను జిల్లా ఎన్నికల అధికారి రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ కలిసి మంగళవారం పరిశీలించారు. స్ట్రాంగ్ రూముల వద్ద ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు పటిష్టమైన భద్రత కొనసాగించాలని జిల్లా ఎన్నికల అధికారి ఆదేశించారు. ఆరు నియోజకవర్గాలకు చెందిన స్ట్రాంగ్ రూములను ఆయన పరిశీలించిన తదుపరి దస్త్రాలను తనిఖీ చేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రాలకు ఆరు నియోజకవర్గా లలో పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి ఏజెంట్లు వచ్చేందుకు మార్గాలు ఏర్పాటు చేయాలన్నారు. బ్యారికేడ్లు సిద్ధం చేసుకోవాలని, అనుమతులు లేకుండా ఎవరిని కళాశాల ప్రాంగణం వైపు రానివ్వ రాదన్నారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా సమగ్ర ప్రణాళికతో పటిష్టమైన బందోబస్తు చేపట్టాల న్నారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కొరకు ప్రత్యేక టేబుల్స్, ఏవీఎం యంత్రాలలో ఓట్ల లెక్కింపు కొరకు ప్రత్యేక టేబుల్స్ ఏర్పాటు చేయాలన్నారు. స్ట్రాంగ్ రూములు, ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద ప్రతి పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించేలా వెబ్ క్యాస్టింగ్ కంట్రోల్ రూమ్ నడిపించాలన్నారు. కంట్రోల్ రూమ్ వద్దనే మీడియా సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రానికి కొంతదూరంలో వాహ నాల పార్కింగ్ స్థలం ఎంపిక చేయాలని ఎస్పీకి సూచించారు. మూడంచెల భద్రతపై అధికారులు అప్రమత్తంగా ఉండా లని ఆయన పలు సూచనలు చేశారు. జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, అదనపు ఎస్పీ విఠలేశ్వరరావు, జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్డీవో జి.రవీందర్, తదితరులు పాల్గొన్నారు.







## కౌంటింగ్ ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలి

### రైజ్‌లో స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: జూన్ 4వ తేదీన జరిగే ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి అవసరమైన కౌంటింగ్ కేంద్రాల పనులను చకచకా పూర్తి చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. రైస్ ఇంజనీరింగ్ కాలేజీలో ఈ.వి.ఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను, ఇదే ప్రాంగణంలో కౌంటింగ్ కూడా ఉన్నందున ఈ దిశగా చేస్తున్న ఏర్పాట్లను మంగళవారం ఆయన పరిశీలించారు. ఓట్ల లెక్కింపు గదుల వద్ద సిబ్బందికి, రాజకీయ



పార్టీల ఏజెంట్లకు వేరువేరుగా బ్యారికేడ్లు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు విధులలో పాల్గొనే సిబ్బందికి శిక్షణ కార్యక్రమం కూడా ఈ ప్రాంగ ణంలోనే గురువారం నిర్వహించను న్నందున అందుకు అవసరమైన ఏర్పాట్లను కూడా చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. టేబుల్స్ ఏర్పాటు చేసే విషయంలో అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట డిఆర్‌ఓ ఆర్. శ్రీలత, ఒంగోలు లోక్ సభ నియోజకవర్గ ఏఆర్‌ఓ ఝాన్సీ లక్ష్మి, గిద్దలూరు ఆర్వో డి. నాగజ్యోతి, జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు ఉన్నారు.

## రేపే ఆరేపల్లి నూకాలమ్మ తిరుణాళ్ళ



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని ఆరేపల్లి గ్రామంలో విచ్చేసి ఉన్న శ్రీ నూకాలమ్మ అమ్మవారి తిరుణాల మహోత్సవం ఈనెల 23 తేదీ గురువారం అంగరంగ వైభవంగా జరుగుతుంది అని ఆలయ చైర్మన్ పూషడపు దుర్గాప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అమ్మవారి తిరునాళ్లకు విచ్చేసి భక్తులకు, మొక్కుబడులు తీర్చుకునే వారికి ఎ టువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ప్రాంగణ ంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసాము అని ఆయన తెలిపా రు. కావున గ్రామ ప్రజలు భక్తులు అమ్మవారిని దర్శిం చుకుని తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా ఆయన కోరారు.

## కర్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో 24 గంటలు సేవలు



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్ల పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఇప్పుడు 24 గంటలు వైద్య సేవలు అందిస్తున్నామని పి హెచ్ సి డాక్టర్ ఎం.గోపీనాథ్ తెలిపారు.ఈ సందర్భంగా గోపీనాథ్ మాట్లాడుతూ బి.పి, షుగరు ,ఎనిమియా ,గర్భిణీ స్త్రీలకు సంబంధించిన సేవలు ,పాము ,తేలు కాటుకు చికిత్స ,రక్తహీనత కు ఐరన్ ,సుక్రోజు ఎక్కించుట ,అత్యవసరమైన చికిత్సలు ,దీర్ఘకాలిక వ్యాథులకు అవస రమైన మందులు ఆన్లైన్ లో తెప్పించుట.పై సేవలు ప్రాథయక ఆరోగ్య కేంద్రం నందు 24 గంటలు అందుబాటు ఉంతాయని తెలిపారు. స్టాఫ్ నర్సుల ద్వారా అత్యవసరం ఉన్నప్పుడు డాక్టర్ ద్వారా సేవలందిస్తామని డాక్టర్ గోపీనాథ్ చెప్పారు.కావున మండల ప్రజలు మన కర్లపాలెం వైద్యశాల లోనే 24 గంటల సేవలు పొందాలని కోరారు.

## రేపే భావనారాయణ స్వామి రథోత్సవం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: శ్రీ మత్సుందరవల్లి రాజ్యలక్ష్మి సమేత క్షీర భవన్నారాయణ స్వామి వారి 1431 వార్షిక బ్రహ్మోత్సవములు భాగంగా తెల్లవారితే గురు వారం ఉదయం 4 గంటలకు శ్రీవారి కళ్యాణ మహో త్సవం, మధ్యాహ్నం 12 గంటలకు భావపురి అయ్యప్ప స్వామి సేవా సంఘం, అన్నం సతీష్ ప్రభాకర్ ఆధ్వర్యం లో అన్నసంతర్పణ కార్యక్రమం జరుగును. భక్తులు వేలాదిగా పాల్గొని స్వామి వారి ప్రసాదం స్వీకరించాలని కోరారు. సాయంత్రం 4:00 గంటలకు శ్రీవారి దివ్య రథో త్సవము జరుగును. కావున భక్తులు వేలాదిగా పాల్గొనాల ఓని కోరుతున్నాము. ఈ సమావేశంలో బాబు నాగేంద్ర, కటికం.సుబ్బారావు గురు స్వామి, వక్కలగడ్డ శ్రీనివాసరావు, దేశరాజు వెంకటరమణ బాబు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



# గొడవలు, అల్లర్లు సృష్టించాలని చూస్తే సహించేది లేదు

- సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే వారిపై కఠిన చర్యలు
- గిద్దలూరు అర్బన్ సీఐ సోమయ్య



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గొడవలు, అల్లర్లు సృష్టించాలని చూస్తే సహించే ప్రసక్తే లేదని గిద్దలూరు అర్బన్ సీఐ సోమయ్య అన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ఫలితాలు ముందు, తరువాత గాని ఎవరైనా అల్లర్లు, గొడవలు సృష్టించాలని చూస్తే వారిని ఎటువంటి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని తెలిపారు. పల్లెలలో కూడా పోలిసు సిబ్బంది పల్లె నిద్ర నిర్వహించి అక్కడ ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్డెన్ అండ్ సెర్చ్ ద్వారా అనుమానిత వ్యక్తులు ఏమైనా సంచరిస్తున్నారా, ఏమైనా మారణ ఆయుధాలు కలిగి ఉన్నారా వంటి అంశాలపై నిఘా పెంచమని తెలిపారు. వాహనాలకు కాకుండా బాటిళ్లకు పట్టడం వంటివి చేయకూడదని ఇప్పటికే పెట్రోల్ బంకు నిర్వాహకులకు నోటీసులు ఇచ్చామని తెలిపారు.అలాగే సోషల్ మీడియాలో కూడా రెచ్చగొట్టే పోస్టులు పెడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# ప్రసన్నాంజనేయ స్వామికి లక్ష మల్లేలార్చన పూజలు





కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం కొత్తరాజులపాలెం (యేట్రవారిపాలెం)గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి వారి దేవాలయంలో కొలువుతీరి ఉన్న శ్రీ సువర్చలా సమేత ప్రసన్నాం జనేయ స్వామి వారికి పూజారి అగ్నిహోత్రం అప్పలాచార్యులు ఆధ్వర్యంలో వైశాఖ మాసం సందర్భంగా శుద్ధ త్రయోదశి మంగళవారం ఏకాదశపర్యంతం మన్యు సూక్త పారాయణ సహితముగా సింధూరార్చన, లక్ష మల్లెలార్చన,నాగవల్లి దళములతో (తమల పాకులతో) పూజ కార్యక్రమము అత్యంత వైభవముగా నిర్వహించారు. శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి స్వామివారి అభిషేక కార్యక్రమము, పూజా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి స్వామివారి ప్రసాదంగా సింధూరము, స్వామివారిరక్షలు,స్వామివారి రూపులు,ప్రసాదంగా అందించారు.ఈ కర్లపాలెం పూజారులు ,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు ,భక్తులు పాల్గొన్నారు.

# డిపో మేనేజర్‌కు మృతుల కుటుంబాలతో వినతి పత్రం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఇటీవల కనిగిరి డిపో నుండి చెన్నై బస్ నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం జరిగినది. వెలిగండ్ల మండలం గన్నారంకు చెందిన వేమవరపు మరియమ్మ, కంకణంపాడు గ్రామానికి చెందిన వేమవరపు డేవిడ్ మృతి చెందడం జరిగినది. వేమవరపు సౌభాగ్యం ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. వీరి నిమిత్తము ఎమ్మార్పీఎస్ కనిగిరి ఇంచార్జ్ రావినూతల కోటయ్య మాదిగ, వెలిగండ్ల మండల అధ్యక్షుడు జేపి రాజు మాదిగ, జుటికే డానియల్ వీరి ఆధ్వర్యంలో మృతుల విరువురి కుటుంబాలను తీసుకొని కనిగిరి డిపో మేనేజర్ ఆయనకు వినతి పత్రం అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది ఆర్టీసీ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి ఒక్క డ్రైవేరు ముందు రోజు చెన్నై నుంచి మధ్యాహ్నం కనిగిరి రావడం అదే డ్రైవర్ను మళ్ళీ రాత్రికి చెన్నై బస్సుకు డ్రైవర్గా పంపియటం సబాబు కాదని ఈ విధంగా పంపియటం వలన రెండు నిండు ప్రాణాలు పోగొట్టుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని కనుక ఈ బాధ్యత అంతా కనిగిరి డిపో యాజమాన్యమే భరించాలని వీరి కుటుంబాలకు తగు న్యాయం చేకూర్చాలని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి ఆర్థిక సహాయం అందించాలని మృతి చెందిన కుటుంబానికి ఆరుగురు సంతానం ఆడబిడ్డలని కన్నతండ్రి కూడా లేడని ఇప్పుడు ఈ ఘోర ప్రమాదం వల్ల వారు అనాథలుగా మిగిలిపోవడం చాలా దుఃఖకరమైన విషయం అని అలానే కంకణంపాడు గ్రామానికి చెందిన వేమవరపు డేవిడ్, వారి భార్య అయిన సౌభాగ్యము కూడా ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రుల్లో కొట్టుమిట్టాలాడుతుందన్నారు. వారి పిల్లలకు అండగా ఎవరూ లేరని కుటుంబానికి ఒక ఉద్యోగం ఇచ్చి ఆర్థిక సాయం చేకూర్చాలని ప్రభుత్వంచే వీరికి తగిన న్యాయం జరిగేంతవరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వారికి అండదండలు ఉంటుందని అనాథులైన పిల్లలకు రాజకీయ నాయకులు వారి అండదండలు ఆ పిల్లలకు అవసరమని వారు ఎన్నికల కోసం వచ్చి ఓటు వేసి వెళ్తున్న సమయంలో ఈ సంఘటన జరిగింది. కనుక రాజకీయ నాయకుల అండదండలు ఆ పిల్లలకు ఎంతైనా అవసరమని వారన్నారు.

## బీసీ కాలనీలో కార్డెన్ సర్చ్



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: పట్టణం లోని బీసీ కాలనీలో మంగళవారం సీఐ రామకోటయ్య ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటిని సీఐ రామకోటయ్య బేస్తవారిపేట ఎస్సై నరసింహారావు కంభం ఎస్సై పులి రాజేష్, పోలీస్ సిబ్బందితో క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అలానే సరైన ధ్రువ పత్రా లు లేని 25ద్విచక్ర వాహనాలను సీఐ రామకోటయ్య స్వాధీనం చేసుకున్నారు. అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తగా కార్డెన్ సర్చ్ నిర్వహిస్తున్నట్లు సీఐ రామకోటయ్య తెలిపారు.

# హిందూ సమాజం మనోభావాలు పరిగణలోకి తీసుకొని లీజు రద్దు చేయాలి

## అన్నం సతీష్ ప్రభాకర్



బాపట్ల, మేజర్‌న్యూస్: ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ బొంకు నిర్వహించుటకు బాపట్ల నందు తూర్పు సత్రం భూములు కొరకు ఏర్పరచుకున్న లీజు అగ్రిమెంట్ రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఎస్ సత్యనారాయణను కలిసి వినతి పత్రం అందించిన ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్.తూర్పు సత్రం ఆస్తులు శ్రీ పేరం గరుడాచలం నాయుడు బాపట్ల పట్టణము పరిసర ప్రాంత పేదలు, సొంత ఇళ్ళు లేని వారు మరియు ఇతరులు దశదిన కర్మలు నిర్వహించుకోవడానికి పేద వితంతు మహి ళలు ఆ సమయంలో తలదాచుకోవడం కొరకు, పేద విద్యార్థులకు పారితోషకాలు ఇవ్వడం కొరకు ఏర్పాటు చేసిన సంపూర్ణ ధార్మిక సంస్థ.ప్రస్తుతము సదరు స్థలము నందు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారికి ఆయిల్ అవుట్ లెట్ ఏర్పాటుకొరకు అత్యంత విలు వైన స్థలం అతి తక్కువ నామమాత్రపు ధర నెల ఒకటికి రూ.46000/- చొప్పున 76 సెంట్ల భూమి లీజుపై ఇచ్చియున్నారు. సదరు సంస్థ వారు ఆయిల్ అవుట్ లేట్ పెట్టడం వలన కర్మ కాండల కొరకు వచ్చు ప్రజ లు రాకపోకలు కొరకు కార్యక్రమములు నిర్వహణకు ఇబ్బంది ఏర్పడును, ప్రస్తుతము తాత్కాలిక లీజు పై జాతీయ రహదారి పని గుత్తేదారు సంస్థ మిక్సింగ్ ప్లాంట్ వలన తీవ్ర ఇబ్బందులు పడుచున్నారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని రాజకీయ పక్షాలు కాపు సేవా సంఘము సదరు లీజు పై తీవ్ర వ్యతిరేకత తెలుపుచూ దాత ఆశయాలు నెరవేర్చుటకు, ఆస్తుల పరిరక్షణ చేయవలసినదిగా కోరుచున్న విషయము తమ దృష్టికి తీసుకురావ డమైనది. కావున హిందూ సమాజం, కాపు సామాజిక వర్గము యొక్క మనోభావా లు పరిగణలోకి తీసుకుని ప్రభుత్వము భేషజాలకు పోకుండా సద్దరు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారికి ఆయిల్ అవుట్ లెట్ ఏర్పా టు కొరకు 76 సెంట్ల లీజు తక్షణమే రద్దు పరచవల సినది గా సదరు ఆస్థి పరిరక్షణ కొరకు ప్రహరీ గోడ నిర్మాణము కొరకై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# వృద్ధురాలి హత్య కేసులో బావ, బావమరిది

### పోలీసుల ఎదుట లొంగిపోయిన నిందితులు

### జిల్లా జైలుకు తరలింపు: రెండవ పట్టణ సిఐ జగదీష్



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన కొత్తపట్నం రెడ్డిపాలెం సమీపంలో రెండు రోజుల క్రితం హత్యకు గురైన వృద్ధురాలు గుడిపల్లి నాగేశ్వరమ్మ హత్య కేసులో ముద్దాయిలను అరెస్టు చేసి జిల్లా జైలుకు తరలించినట్లు రెండవ పట్టణ సీఐ జగదీష్ తెలిపారు. సిఐ జగదీష్ తెలిపిన సమాచారం మేరకు నిందితులు రెడ్డిపాలెం గ్రామానికి చెందిన అన్నా దొరై మూడవ కుమారుడైన కోడూరి నాగరాజు (28) అతని బావమరిది గౌరవలపు నాంచారయ్య (33) ఇరువురు కలిసి ఆదివారం రాత్రి కళ్ళు త్రాగడానికి వచ్చారు. మృతురాలు నాగేశ్వరమ్మను లేపి కల్లు తాగి ఒక్కసారిగా ఇద్దరు కలిసి ఆమెపై దాడికి పాల్పడ్డారు. ఆమె చేతికి ఉన్న రోల్డ్ గోల్డ్ గాజులను బంగారు గాజులుగా భ్రమించి వాటిని తీసుకువెళ్లే ప్రయత్నంలో ఆమె తలకు ఎడమవైపు పొట్టి కొట్టినట్లు దిండుతో ఆమె ముఖాన్ని గట్టిగా అదమడంతో ఊపిరాడక చనిపోయినట్లు తెలిపారు. ఆమె చెవికి ఉన్న కమ్మలను బలవంతంగా లాక్కొని వెళ్లినట్లు ముద్దాయిలు తెలిపారు. వీరిద్దరూ కల్లు తాగడం, చెడు వ్యసనాలకు అలవాటు పడి గురై నేర ప్రవృత్తితో జీవనం సాగిస్తున్నట్లు తెలిసింది. అక్కడక్కడ విద్యుత్ మోటారులు, బైకులు దొంగతనాలు చేయడం వంటి వాటికి అలవాటు పడ్డారు. ఆటో నడుపుకుంటూ సామాన్లను ఆటోలోనే తస్కరించడం వారి పని అయింది. ఇటీవల కొత్తపట్నం దొంగల వేప చెట్టు సమీపంలో ఆటో రిపేర్‌కి గురైతే రిపేర్ చేయుచుండగా వేరే ఆటోకు ఉన్న మూడు టైర్లను దొంగిలించి తీసుకుని వెళ్లినట్లు సమాచారం. ఎప్పుడైతే డాగ్ స్క్వాడ్ రంగంలో దిగిందో, భయపడి ముందు జాగ్రత్తగా ఒంగోలులోని పోలీసులకు లొంగిపోయారు. ముద్దాయిల నుండి దొంగతనానికి గురైన ప్రాపర్టీ మొత్తాన్ని రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. వృద్ధురాలు నాగేశ్వరమ్మను హత్య చేసిన ముద్దాయిలు కోడూరి నాగరాజు, గౌరవలకు నాంచారయ్యను అరెస్టు చేసి ఒంగోలు జిల్లా జైలుకు తరలించడం జరిగిందని రెండో పట్టణ సీఐ జగదీష్ తెలిపారు.

# శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చర్యలు: ఎస్పీ

బాపట్ల, మేజర్‌న్యూస్: ఎన్నికల కౌంటింగ్ కు సంబంధించి జిల్లాలో ఎలాంటి ఊరేగింపులు, విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని, ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు. మే 21 న మంగళవారం జిల్లా ఎస్పీ ఎన్నికల కౌంటింగ్ నిమిత్తం తీసుకుంటున్న భద్రత ఏర్పాట్లు, జిల్లా ప్రజలు, వివిధ పార్టీ అభ్యర్థులు, కార్యకర్తలు అనుసరించవలసిన ఎన్నికల నియమావళి గురించి వివరించారు. జూన్ 4 న జరగనున్న ఎన్నికల కౌంటింగ్ నిమిత్తం స్ట్రాంగ్ రూం ల వద్ద, బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో, చుట్టు పక్కల ప్రాంతాలలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్పీ తెలిపారు. ఎన్నికల కౌంటింగ్ కు సంబంధించి జిల్లాలో ఎలాంటి ఊరేగింపులు, విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని, ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా సమస్యాత్మక గ్రామాలలో, ముఖ్యమైన ప్రదేశాలలో, ప్రధాన కూడళ్లలో పోలీస్ బలగాలతో పికెట్ లను ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు.



ఎన్నికల కోడ్, సెక్షన్ 144 సీఆర్పీసీ, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున, ఏ ప్రాంతంలో కూడా నలుగురు కన్నా ఎక్కువ మంది ఒక చోట గుమికూడి ఉండరాదని, బహిరంగ సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించరాదన్నారు. రాజకీయ పార్టీ ల అభ్యర్థులు/కార్యకర్తలు బాణాసంచా కాల్చడానికి అనుమతి లేదని, బాపట్ల జిల్లాలోని బాణసంచా తయారీ కేంద్రాలను, నిల్వచేసే గోడౌన్లను పోలీసు, ఫైర్ అధికారులు సమన్వయంతో తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల కోడ్ ముగిసే వరకు బాణాసంచా తయారీ కేంద్రాల యజమానులు, నిల్వచేసే గోడౌన్ల యజమానులు బాణాసంచా విక్రయించరాదని తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యువత బైకులకు సైలెన్సర్లు తీసి, ఇతరులను ఇబ్బందులకు గురిచేసే విధంగా ఎక్కువ శబ్దం చేస్తూ బైకులను నడిపించటం నేరమని, ఎక్కువ శబ్దం వచ్చే వాహనాలను నడిపే వారిపై కేసులు నమోదు చేసి, బైకులు స్వాధీనం చేసుకొని, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.గ్రామాలలో ఎవరైనా అనుమానంగా తిరిగినా, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన పోలీస్ వారికి వెంటనే సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన ఎడల ఎలక్షన్ కమిషన్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ప్రజలందరూ శాంతియుత వాతావరణం జీవనం సాగించుటలో, ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని, ప్రజలందరూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ వారికి సహకరించి, వారి ముందస్తు సూచనలు, సలహాలు పాటించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

# శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే ఉపేక్షించం: ఎస్పీ

దర్శి, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలు -2024 కౌంటింగ్ నేపథ్యంలో పోలీసు సిబ్బంది అప్రమత్తత, సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ శాంతిభద్రతలను పరిరక్షించటమే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ పర్య వేక్షణలో ఆర్మ్డ్ రిజర్వు పోలీస్ సిబ్బంది మంగళవారం దర్శి టౌన్‌లోని గడియార స్తంభం సెంటర్ వద్ద మాబ్ ఆపరేషన్, మాక్ డ్రిల్ నిర్వహించారు. ఏదైనా అవాంఛనీయ సంఘటనలు తలెత్తినా, ఆందోళనకారులు హింసాత్మక చర్యలకు పాల్పడినా, ఎవరైనా అల్లర్లు చేస్తున్న సమయాల్లో తక్షణమే స్పందించి, జన సమూహాలను కంట్రోల్ చేసేలా మొదటగా వార్నింగ్ ఇచ్చుట, అది వినకపోతే మెజిస్ట్రేట్ అనుమతితో టియర్ గ్యాస్ ప్రయోగించుట, లాఠీ చార్జ్, ఆ తర్వాత ఫైర్ డిపార్ట్మెంట్‌తో వాటర్ కెనాన్ ప్రయోగించుట, ప్లాస్టిక్ పెల్లెట్స్ ఫైరింగ్, అప్పటికి పరిస్థితి అదుపులోకి రాకపోతే ఫైరింగ్ చేయుట వంటివి డెమో ద్వారా ప్రదర్శించారు. జిల్లాలో ఎక్కడైనా ఎవరైనా



శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తూ విధ్వంసానికి ప్రయత్నించే సమయంలో పరిస్థితిని అదుపులోకి తీసుకొని వచ్చేలా ప్రత్యేక టీములు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా అల్లర్లు గొడవలు సృష్టించే వ్యక్తుల పట్ల చట్టప్రకారం చర్యలు తీసుకోవటం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, దర్శి డిఎస్పీ అశోక్ వర్ధన్, దర్శి, పొదిలి, త్రిపురాంతకం సీఐలు షమీముల్లా, మల్లికార్జున, సుబ్బారావు, సబ్ డివిజన్ లోని ఎస్సైలు, ఆర్.ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.


**NAME CHANGE**

I, TIRUMALARAJU V SAILAJA (Old Name) W/o. late MANTHENA HARI CHANDRA RAJU, resident of Karlapalem Village & Mandal, Bapatla District, Andhra Pradesh. Changed my name from TIRUMALARAJU V SAILAJA (Old Name) to MANTHENA SAILAJA (New Name). Hence forth I will be called as MANTHENA SAILAJA (New Name) for all purposes.

**NAME CHANGE**

I, CHUNDURI RAMBABU S/o. Siva Prasad residing at 3-5, Returu Village, Kakumanu Mandal, Guntur District, Andhra Pradesh, India. Changed my name from CHUNDURI RAMBABU (Old Name) to CHUNDURU RAMBABU (New Name). henceforth I will be called as CHUNDURU RAMBABU (New Name) for all purposes.


# వెన్నుపోటు.. దరిచేర్చేనా?!

**మొదటి పేజీ తరువాయి** చేసిన వ్యక్తులు నాగేశ్వరరావు ఓటమి కోసం చేసిన ప్రయత్నాలు తారాస్థాయికి చేరాయి. ఈ క్రమంలో పార్టీ ముఖ్యనేతలు చెప్పినా మాజీ ఎమ్మెల్యే దివి శివరాం, టిడిపి నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ తమ వ్యతిరేకతను వ్యక్తం చేయడంతో పాటు నాగేశ్వరరావుకు సహకరించమని ప్రెస్‌మీట్‌లో తేల్చిచెప్పారు. నామినేషన్ల సమయంలో మరోసారి పార్టీ పెద్దలు చర్చలు జరపడంతో శివరాం, రాజేష్ మెత్తపడి పార్టీకి సహకరిస్తామని చెప్పినప్పటికి ఆ మేరకు సహకారం కందుకూరు టిడిపి అభ్యర్థికి లభించకపోవడంతో ఇప్పుడు టిడిపి గెలుపు కత్తిమీద సాములా మారింది.

### సహకరించని జూనియర్, సీనియర్

కందుకూరు నియోజకవర్గంలో కొందరు నాయకులు అవలంభించిన విధానాలు టిడిపి క్యాడర్‌ను తీవ్ర ప్రమాదంలో పడేశాయి. ప్రజల్లో పేరు తెచ్చుకొని ఆర్థిక వనరుల వద్ద రాజీపడకుండా టిడిపి అభ్యర్థి నాగేశ్వరరావు తన గెలుపు కోసం నిరంతరం శ్రమిస్తే కొందరు మాత్రం వైకాపాతో చేతులు కలిపి కందుకూరులో టిడిపి ఓడితేనే తమకు అధికారం వస్తుంది అనే కోణంలో టిడిపి అభ్యర్థికి గట్టిగానే వెన్నుపోటు పొడిచారు. ఎన్నికల ముందు వరకు సమస్యలు తొలగిపోయాయి. టిడిపి అభ్యర్థి గెలుస్తాడు అనుకున్నా క్యాడర్‌కు నిరాశే మిగలనుంది. కందుకూరులో ఓ సీనియర్ నాయకుడు, ఓ జూనియర్ నాయకుడు, ఓ మహిళ నాయకురాలు మరి కొందరు టిడిపి నాయకుల వెన్నుపోట్ల వలన టిడిపి గెలుపు ప్రశ్నార్థంగా మారడంతోపాటు టిడిపి క్యాడర్ అయోమయంలో పడిపోయి నిస్తేజంగా మారింది. పోలింగ్‌కు నాలుగైదు రోజుల ముందు కందుకూరుకు చెందిన సీనియర్ నాయకుడు ప్రచారం చేసినప్పటికి ఆయనకు ఉన్న రాజకీయ అనుభవం మేరకు పార్టీకి ఈ ఎన్నికల్లో సేవలు అందించకపోవడంతో పార్టీ క్యాడర్‌లో అనుమానాలు తలెత్తాయి. ఇదే సమయంలో పార్టీకి పనిచేస్తానని చెప్పిన జూనియర్ నాయకుడు సైతం పైకి పార్టీ అని చెప్పినా టిడిపి అభ్యర్థికి సహకరించకుండా వెన్నుపోటు పొడిచాడనే ప్రచారం పార్టీ వర్గీయుల్లో జోరుగా సాగుతుంది. ఈ జూనియర్ నాయకుడికి ఉలవపాడుతో పాటు, తన సొంత మండలంలో కొంతమేర పట్టు ఉన్నప్పటికీ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ఏ మాత్రం ప్రయత్నం చేయకుండా తన అనుచరులతో నమ్మించి మోసం చేశారని టిడిపి వర్గీయులు అంటున్నారు. అందుకు నిదర్శనం కృష్ణాపురంలో జూనియర్ నాయకుడికి చెందిన అనుచరుడు ముందు రోజు వరకు టిడిపికి అనుకూలంగా ఉండి పోలింగ్ రోజున వైకాపాకు అనుకూలంగా వ్యవహరించడం జరిగింది. ఇదే సమయంలో టిడిపి అని చెప్పుకునే ఓ మహిళా నాయకురాలు తమ వర్గీయులకు ఫోన్ల ద్వారా ఇంటూరి నాగేశ్వరరావుకు ఓట్లు వేయవద్దని ఆయనకు సహకరించవద్దని మౌఖిక సందేశాలు పంపడం కూడా పార్టీలో కలవరాన్ని రేపుతుంది. చంద్రబాబునాయుడు, నారా లోకేష్ బలపరచిన టిడిపి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుకు ఓడించేందుకు కొందరు నాయకులు సంస్థాగత పదవులు ఉన్న మరికొందరితో కలసి గట్టిగానే వెన్నుపోటు పొడిచారని దీని వలన కందుకూరులో టిడిపి విజయం అంత సులభం కాదనే భావన ప్రజల్లో వ్యక్తమౌతుంది.

### వైకాపా వర్గీయులకు రక్షణగా వెన్నుపోటుదారులు

తొలి నుంచి ఇంటూరి నాగేశ్వరరావు ఓటమి కోసం పనిచేసిన వెన్నుపోటు వర్గానికి చెందిన నాయకులు వైకాపా నేతలకు తాము రక్షణ కల్పిస్తామని హామీలు ఇవ్వడం టిడిపిలో పెనుదుమారాన్ని రేపుతుంది. ఇంటూరి నాగేశ్వరరావు ఓడిపోయిన రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంటుందని నాగేశ్వరరావు ఇన్‌చార్జ్‌గా ఉన్నప్పటికీ తమకు ఉన్న రాజకీయ అనుభవం, పరిచయాలతో పక్క నియోజకవర్గాలలోని టిడిపి నాయకుల ద్వారా మిమ్మల్ని మేము కాపాడుకుంటామని వెన్నుపోటు వర్గానికి చెందిన నాయకులు వైకాపాకు చెందిన నాయకులకు హామీలు ఇవ్వడంపై టిడిపి క్యాడర్ ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. ఇప్పటికే ఇంటూరి నాగేశ్వరరావుకు వ్యతిరేకంగా పనిచేసిన ఆ వర్గం నాయకులు వైకాపా నాయకులతో నిత్యం టచ్‌లో ఉండటంతో పాటు వైకాపా వర్గీయుల యోగక్షేమాలపై ఆసక్తి కనబర్చడంపై ప్రజలు సదరు నాయకులు వ్యవహారశైలిపై చర్చించుకుంటున్నారు. టిడిపికి ప్రజల్లో మద్దతు లభించినప్పటికి సొంతపార్టీకి చెందిన వెన్నుపోటుదారుల వలన గెలుపు అవకాశం ప్రమాదంలో పడటంపై టిడిపి క్యాడర్‌లో ఆందోళన నెలకొంది.

# రెచ్చ కొట్టే విధంగా ఉంటే ఇరు పార్టీల వారికి కఠిన చర్యలు

## - సిఐ రామకోటయ్య



కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలోని సిఐ కార్యాలయంలో కంభం సిఐ రామకోటయ్య పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. గృహాలలో మారణా ఆయుధాలు కలిగి ఉంటే కఠిన చర్యలు తప్పవు కొంతమంది రాజకీయ నాయకులు కార్యకర్తలు తమ గృహాలలో తొమ్మిది ఇంచుల పొడవు మూడు ఇంచుల వెడల్పు కలిగిన మారణ ఆయుధాలు కలిగి ఉంటే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కంభం సీఐ రామకోటయ్య హెచ్చరించారు మంగళవారం కంభంలోని సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జూన్ 4వ తేదీ జరిగే ఎన్నికల కౌంటింగ్ అనంతరం ఇరు పార్టీల నాయకులు కానీ కార్యకర్తలు కానీ ర్యాలీలు చేయడం సంబరాల పేరిట సంబరాలు చేయడం అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తాను ఇప్పటికే కాటన్ సెర్చ్ పేరిట పలు గృహాలలో సహెూదాలు నిర్వహించడం కాగా పలు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు అలాగే పెట్రోల్ పంపు లలో బాటిళ్లకు పెట్రోల్ కానీ డీజిల్ కానీ వేయకూడదని అన్నారు. అలాగే ఈసీ ఆదేశాలు జారీ చేయడం కారణంగా, అర్ధవీడు, బెస్తవారిపేట, కంభం మండలాలలో ఉన్న 11 పెట్రోల్ బంకుల యజమానులకు హెచ్చరించారు, అలాగే సోషల్ మీడియాలో ఇరు పార్టీలు రెచ్చగొట్టే తీరులో ఎటువంటి పోస్టులను సెండ్ చేసిన వారిపై ఆ గ్రూపు అడ్మిన్‌పై తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీఐ రామకోటయ్యతో పాటు కంభం ఎస్సై పులి రాజేష్ పాల్గొన్నారు.



# కదిరి బాబురావు వ్యవసాయ విద్యార్థుల ఎరువుల పంపిణీ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థులు తమ విద్యాభ్యాసంలో భాగంగా స్వంతంగా తయారు చేసిన సేంద్రీయ ఎరువులను కోవిలంపాడు గ్రామంలో సర్పంచ్ ఖాదరబీబుజ్జి,పలువురు రైతులకు అందజేశారు. విద్యార్థులు పంటపొలాల్లో, పండ్ల తోటలు ఇంటిపరిసరాలలో ఆకుకూరలు కూరగాయలు వంటివాటిలో తెగుళ్ల నివారణకు సేంద్రీయ ఎరువుల తయారీలో భాగంగా ట్రైకోడేర్మాట్ హాక్టియానం ఎరువులను విక్రయించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతంలో గ్రామీణ రైతులకు పంటలలో అధికదిగుబడి తెగుళ్ల నివారణ అదేవిధంగా పంటలకు భూములకు సంబంధించి వ్యవసాయ విద్యార్థులు మెళకువలు, సలహాలు, సూచనలు ఇవ్వడం విద్యార్థుల కృషి అభినందనీయమని పలువురు గ్రామస్థులు అన్నారు.

# కట్టుదిట్టమైన ఏర్పాట్లతో ఓట్ల లెక్కింపు

## –జిల్లా ఎడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్

## –చీరాలలో 31 యాక్ట్, 144సెక్షన్ అమలు

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: ఓట్ల లెక్కింపుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్ అన్నారు. స్థానిక ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్ మాట్లాడుతూ మే 13న జరిగిన ఎన్నికల్లో చీరాలలో కొద్దిపాటి ఘర్షణలు చోటుచేసుకున్నాయని, బాధ్యులైన



వారిపై కేసులు నమోదు చేశామని అన్నారు. జూన్ 4న ఓట్ల లెక్కింపు జరుగుతున్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకుండా గట్టి భంధోభస్తు భద్రతా చర్యలు చేపడుతున్నామని అన్నారు. పాత నేరస్థులు అవాంఛనీయ ఘటనలకు పాల్పిడితే వారిపై రౌఢీ షీట్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. పెట్రోల్ బంక్‌లలో బ్యాటిల్స్‌కు గాని డబ్బాలకు గాని డీజిల్ మరియు పెట్రోల్ అమ్మకూడదని, నిబంధనలు అతిక్రమించిన వారి బంక్‌లను సీజ్ చేయడం జరుగుతుందని గుర్తు చేశారు. ఎరవైన ప్రజలను రెచ్చగొట్టే విధంగా కవ్వింపు చర్యలకు పాల్పడితే కఠినమైన చర్యలుంటాయని హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐలు శేషగిరి రావు, సోమశేఖర్, ఎస్సై వెంకటేశ్వర్లు తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల్లో ప్రశాంతతను నెలకొల్పండి

## - సీఐ సుబ్బారావు

కురిచేడు, మేజర్‌న్యూస్: ఎన్నికల కౌంటింగ్ జూన్ 4వ తేదీన జరగనుంది. అప్పటివరకు గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ చర్యలు జరగకూడదని ప్రజల్లో ప్రశాంతతను నెలకొల్పాల్సిన బాధ్యత ఆ గ్రామీణ పార్టీల ఇరువర్గాల నాయకులు దేనిని సీఐ ఎస్.సుబ్బారావు మంగళవారం



కురిచేడు మండలంలోని ఆవులమంద గ్రామంలో ప్రజలకు, రాజకీయ నాయకులకు పిలుపునిచ్చారు. అనంతరం ద్విచక్ర వాహనాల కాగితాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల వాతావరణం నెలకొని ఈర్ష్యా ద్వేషాలకు తావివ్వకుండా ఘర్షణలు జరగకుండా చూడవలసిన బాధ్యత ఆ గ్రామ పెద్దలు దేనిని రాజకీయ నాయకులు ప్రజల్లో శాంతి సందేశాలు నింపాలని ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి అలాగే జూన్ 4వ తేదీన జరగబోయే కౌంటింగ్ లో కూడా అవకతవకలు జరగకుండా చూడవలసిన బాధ్యత మీదేనని తెలిపారు. అలాగే అనుమానిత ప్రజలు గ్రామాల్లో తిరుగుతుంటే గుర్తించాలని ఏదైనా గుర్తింపు లేని వాహనాలను గుర్తించి వెంటనే 100కు 112 కు తెలియజేయాలని ఆయన సూచించారు. ఏదేమైనప్పటికీ ఎవరికి తోచిన అభిమానాన్ని ఎన్నికల సమయంలో ఓటు వేసుకొని ప్రశాంతంగా జీవనం సాగిస్తున్న గ్రామీణ ప్రజలు ఈర్ష్యా ద్వేషాలతో పగలతో మీలో మీరు కొట్లాటలు ఘర్షణలు పోకుండా శాంతిని ఏర్పాటు చేసే తీరు ప్రజల్లో అలవర్చుకోవాలని గ్రామీణ ప్రజలు ఇది గుర్తించాలని ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరిగే అవకాశం ఉంటే గ్రామంలో ఎవరైనా సరే తమకు గాని 100 గాని 112 గాని డయల్ చేసి విషయాన్ని తెలిపి తమ గ్రామంలో ప్రశాంతత చేకూర్చుటకు సహకరించాలని ఆయన ప్రజలకు, గ్రామ రాజకీయ నాయకులకు సూచించారు. కార్యక్రమంలో సిఐ ఎస్.సుబ్బారావుతో పాటు కురిచేడు మండల ఎస్సై దొనకొండ ఎస్సై, పొదిలి ఎస్సైలు పోలీస్ సోదరులు ఉన్నారు.

# పత్రాలు లేని 10 ద్విచక్ర వాహనాలు సీజ్

## - సిఐ సోమయ్య

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని జగనన్న కాలనీ, పూసల బజార్, నల్ల బండ బజార్, పట్టణంలో సరైన ధ్రువపత్రాలు లేని 10 ద్విచక్ర వాహనాలను సిఐ సోమయ్య వారి బృందం తనిఖీలు చేసి సరైన పత్రం లేని ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.



# గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రసిద్ధ క్షేత్రమైన శ్రీ గుంటి గంగాభవానీ అమ్మవారి దేవస్థానంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు ప్రత్యేక పూజాకార్యక్రమాలకు నాంది పలికారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతిరోజు ఏదో ఒక పూజా కార్యక్రమాలతో గంగమ్మకు అర్చనలు చేయుచున్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగా మంగళవారం 50మంది మహిళలు 108 సార్లు లలితా సహస్రనామ పారాయణం, దేవి ఖడ్గమాల



పారాయణం ఘనంగా చేశారు. సమీప గ్రామల నుండి చాలా మంది భక్తులు పాల్గొన్నారు. గురువారం మహా చెండీ హెూమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు. భక్తులు ఈ కార్య క్రమాలను విజయవంతం చేయవలిసినదిగా ఆలయ ఈవో పీ.కార్తిక్ తెలియజేశారు.

# 25న రామస్వామి తిరునాళ్ల

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన టంగుటూరులోని ముదిరాజ్ కాలనీలో వేంచేసిన శ్రీ రామస్వామి తిరునాళ్ల ఈనెల 25న జరుగునని దేవాలయ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. తిరునాళ్ల సందర్భంగా శ్రీరామస్వామిని గ్రామంలో గుమ్మట మహెూత్సవం ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. అలాగే భక్తులకు కనువిందు చేసే పలు సాంస్కృతిక కార్యక్రమంలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంలోని ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని రామస్వామిని దర్శించుకుని తిరునాళ్ల విజయవంతం చేయాలని కార్యనిర్వాహకులు తెలిపారు.

# ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ పరిపాలన కార్యాలయం ప్రారంభం

అద్దంకి, మేజర్ న్యూస్: సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం ఎదురుగా నూతనంగా నిర్మించిన పరిపాలనా కార్యాలయాన్ని ఆలయ సహాయ కమిషనర్ టి సుభద్ర మంగళవారం ప్రారంభించారు. దేవస్థానం నుంచి స్వామి వారి చిత్రపటంతో ఊరేగింపుగా బయలుదేరి నూతన



కార్యాలయానికి వచ్చారు. వేద పండితులు వంగల హరిశంకరావధాని, ప్రధాన అర్చకులు కోట లక్ష్మీనారాయణ, అర్చకులు ఎస్ ఎస్ ఆర్ ఆచార్యులు, అన్నవరపు సత్యనారాయణ, చంద్రశేఖర్, తదితరులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

# అసాంఘిక శక్తులపై నిఘా



మద్దిపాడు, మేజర్ న్యూస్: అసాంఘిక శక్తులపై నిఘా ఉంచి నట్లు ఒంగోలు రూరల్ సీఐ టీ.ఎక్స్.అజయ్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్ర మైన మద్దిపాడు లోని బీసీ కాలనీలో కార్డన్ సెర్చ్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్ల లెక్కింపులో గొడవలు జరిగే అవకాశం ఉందని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అనుమానిత వ్యక్తులను గుర్తించేందుకు కార్డన్ సెర్చ్ నిర్వహించినట్లు తెలిపారు. ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేని 20 వాహనాలు సీజ్ చేసినట్లు తెలిపారు. ఆయన వెంట మద్దిపాడు ఎస్సై మహేష్, సంతనూతలపాడు ఎస్సై దేవకుమార్, నాగులుప్పలపాడు ఎస్ఐ బ్రహ్మనాయుడు, సిబ్బంది ఉన్నారు.

## అంతర్జాతీయ క్రీడాకారునికి ఆర్థిక సహాయం అందజేత

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన విభిన్న ప్రతిభావంతుడైన పిచ్చుక నాగరాజు అంతర్జాతీయ పారా ఒలంపిక్స్ వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 28 నుంచి జూన్ మూడో తేదీ వరకు జరిగే పోటీలు చైనాలో జరగనున్నాయి. ఆర్థిక సహాయం లేక ఇబ్బందులు పడుతున్న నాగరాజుకు వేటపాలెం రోటరీ క్లబ్ 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంగళవారం అంద చేయడం జరిగిందని వేటపాలెం రోటరీ క్లబ్ అధ్యక్షుడు బట్ట మోహన్ రావు తెలిపారు. మన రాష్ట్రం తరపున నాగరాజు ఒక్కరే ఎంపికయ్యారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ విభిన్న ప్రతి బావంతుడైన నాగరాజు 2007, 2011లో జర్మనీ కంబోడియాలో జరిగిన పోటీల్లో పాల్గొని మన దేశానికి పతకాలు సాధించాడని వివరించారు. నిరుపేద చేనేత కుటుంబానికి చెందిన ఆయన ఎంతో కష్టపడి ఎదిగాడని వివరించారు. తన జీవితంలో రోటరీ క్లబ్ ద్వారా 50 వేల రూపాయలు సహాయం అందించడం మరపురాని సంఘటనని వివరించారు. ఎన్నారైలు పేరిసెట్ల లలిత బాబు, బొడ్డు వీరమల్లు, క్రీడాభిమానులు కట్ట రాజు వినయ్ కుమార్, సిద్ధిబుచ్చేశ్వరరావు, వడగ ప్రసాద్, యజ్ఞ నాగేంద్రప్రసాద్, పింజల శ్రీనివాసరావు, రొటేరియన్లు గొల్లపూడి సీతారాం, కొత్త వాసు, నాగేంద్రరావు, ఉపేంద్ర వాసు దేవ సింగ్ తదితరులు సహాయం అందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఏఈ యారాసు గణపతి, రోటరీ కార్యదర్శి ఏవి సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి వేడుకలు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వెల్లంపల్లి గ్రామంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి వేడుకలు సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తుమ్మల సుబ్బారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు మండల కాంగ్రెస్



పార్టీ అధ్యక్షులు సట్టి వసంత రాయుడు, చీమకుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేల్పుల వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ నియోజకవర్గ ఇన్చార్జి పులిపాటి రాఘవులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోకూరి రామకృష్ణ, పులగాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ కేంద్రాల పనులను చకచకా పూర్తి చేయాలి





ఒంగోలు, మేజర్‌న్యూస్: జూన్ 4వ తేదీన జరిగే ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి అవసరమైన కౌంటింగ్ కేంద్రాల పనులను చకచకా పూర్తి చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్.దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. రైస్ ఇంజనీరింగ్ కాలేజీలో ఈ.వి.ఎం.లను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను, ఇదే ప్రాంగణంలో కౌంటింగ్ కూడా ఉన్నందున ఈ దిశగా చేస్తున్న ఏర్పాట్లను మంగళవారం ఆయన పరిశీలించారు. ఓట్ల లెక్కింపు గదుల వద్ద సిబ్బందికి, రాజకీయ పార్టీల ఏజెంట్లకు వేరువేరుగా బ్యారికేడ్లు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు విధులలో పాల్గొనే సిబ్బందికి శిక్షణ కార్యక్రమం కూడా ఈ ప్రాంగణంలోనే గురువారం నిర్వహించనున్నందున అందుకు అవసరమైన ఏర్పాట్లను కూడా చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. టేబుల్స్ ఏర్పాటు చేసే విషయంలో అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట డిఆర్ఓ ఆర్.శ్రీలత, ఒంగోలు లోక్ సభ నియోజకవర్గ ఏఆర్ఓ ఝాన్సీ లక్ష్మి, గిద్దలూరు ఆర్వో డి.నాగజ్యోతి, జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు ఉన్నారు.

## మాబ్ ఆపరేషన్ డ్రిల్ నిర్వహించిన పోలీసులు







దర్శి, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలు -2024 కౌంటింగ్ నేపథ్యంలో పోలీసు సిబ్బంది సమయస్ఫూర్తిగా వ్యవహరిస్తూ శాంతిభద్రతలను పరిరక్షించటమే ధ్యేయంగా జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ ఐపియస్ ఆదేశాల మేరకు ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు ఆధ్వర్యంలో ఆర్మడ్ రిజర్వు పోలీస్ సిబ్బంది మంగళవారం దర్శి లోని పొదిలి రోడ్డులో గల పి జి ఎన్ కాంప్లెక్స్ నందు పోలీస్ సిబ్బందితో మాబ్ ఆపరేషన్, మాక్ డ్రిల్ నిర్వహించారు. ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినా, హింసాత్మక చర్యలకు పాల్పడినా, ఎవరైనా అల్లర్లు చేస్తున్న సమయాల్లో ఎలా స్పందించాలి, జన సమూహాలను కంట్రోల్ చేయుటకు మొదటగా వార్నింగ్ ఇచ్చుట, అది వినకపోతే మెజిస్ట్రేట్ అనుమతితో టియర్ గ్యాస్ ప్రయోగించుట, ఉద్రిక్త పరిస్థితుల్లో తనను తాను రక్షించుకుంటూ లాఠీ చార్జ్, ఆ తర్వాత ఫైర్ డిపార్ట్మెంట్ వారితో వాటర్ కెనాన్ ప్రయోగించుట, ప్లాస్టిక్ పెల్లెట్స్ ఫైరింగ్, అప్పటికి పరిస్థితి అదుపులోకి ఫైరింగ్ చేయుట వంటివి డెమో ద్వారా ప్రదర్శించారు. జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తూ విధ్వంసానికి ప్రయత్నించే అల్లరిమూకలను అణచివేసేందుకు, అత్యవసర సమయంలో పరిస్థితిని అదుపులోకి తీసుకొని వచ్చేలా ప్రత్యేక టీములు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రశాంత వాతావరణంలో ప్రజాజీవనం జరిగేలా పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటున్నారని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా అల్లర్లు గొడవలు సృష్టించే వ్యక్తుల పట్ల చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని పోలీసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి అశోక్ వర్ధన్, సిఐలు సమీముల్లా, సుబ్బారావు, ఎస్ఐలు సుమన్, ఆంజనేయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి డిపోకు చెందిన చెన్నై బస్ ఇటీవల నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వెలిగండ్ల మండలం గన్నవరంకు చెందిన వేమవరపు మరియమ్మ కంకణంపాడు గ్రామానికి చెందిన వేమవరపు డేవిడ్ మృతి చెందారు. వేమవరపు సౌభాగ్యం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. ఎమ్మార్పీఎస్ కనిగిరి ఇంచార్జ్ రావినూతల కోటయ్య మాదిగ




వెలిగండ్ల మండల అధ్యక్షుడు జేపి రాజు మాదిగ జుటికే డానియల్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలను కనిగిరి డిపో మేనేజర్ వద్దకు తీసుకెళ్లి నష్ట పరిహారం ఇప్పించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ ఆర్టీసీ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి వల్ల చెన్నై బస్సు డ్రైవర్ ముందు రోజు చెన్నై నుంచి మధ్యాహ్నం కనిగిరి రావడం అదే డ్రైవర్ను మళ్ళీ రాత్రికి చెన్నై బస్సుకు డ్రైవర్గా పంపడం వల్ల ఈ ప్రమాదం జరిగిందన్నారు .ప్రమాదంలో రెండు నిండు ప్రాణాలు పోగొట్టుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని కనుక ఈ బాధ్యత అంతా కనిగిరి డిపో యాజమాన్యమే భరించాలన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన కుటుంబానికి ఆరుగురు సంతానం ఆడబిడ్డలని కన్నతండ్రి కూడా లేడని ఇప్పుడు ఈ ఘోర ప్రమాదం వల్ల వారు అనాధలుగా మిగిలిపోయారని తెలిపారు. అలాగే కంకణంపాడు గ్రామానికి చెందిన వేమవరపు డేవిడ్, వారి భార్య అయిన సౌభాగ్యము కూడా ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రుల్లో కొట్టుమిట్టాడుతున్నారని వారి పిల్లలకు అండగా ఎవరూ లేరని కుటుంబానికి ఒక ఉద్యోగం ఇచ్చి ఆర్థిక సాయం అందించాలన్నారు. బాధితులకు న్యాయం జరిగేంతవరకు ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందన్నారు. అనాధులైన పిల్లలకు రాజకీయ నాయకులు వారి అండదండలు ఆ పిల్లలకు అవసరమని వారు ఎన్నికల కోసం వచ్చి ఓటు వేసి వెళ్తున్న సమయంలో ఈ సంఘటన జరిగింది కనుక రాజకీయ నాయకులు కూడా వారికి చేయూత నివ్వాలని కోరారు.

## కొనకనమిట్ల మండలంలో పోలీస్ కార్డన్ సెర్చ్

కొనకనమిట్ల, మేజర్ న్యూస్: మండలంలోని వాగుమడుగులో మంగళవారం తెల్లవారుజామున నుంచి పోలీస్ కార్టన్ సెర్చ్ నిర్వహించారు.పలు గృహాలలో సోధలు చేశారు. ఎటువంటి పత్రాలు లేని ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.పొదిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున రావు ఆధ్వర్యంలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ముగిసిన దృశ్య ఎటువంటి అల్లర్లు జరగకుండా ముందు జాగ్రత్తగా పోలీస్ కార్టెన్ సెర్చ్



నిర్వహించినట్లు ఎస్సై మాధవరావు తెలిపారు. వాగు మడుగు గ్రామంలో ఆకస్మిక సోదా లు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పొదిలి, తర్లుపాడు ఎస్సైలు జి కోటయ్య, నాగరాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్న గొల్లపల్లిలో చెక్క వారి పొంగళ్ళు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిన్న గొల్లపల్లి గ్రామంలో నాగులేరు వద్ద వేంచేసియున్న శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి వారి తిరునాళ్ళ మహోత్సవం ధర్మాదాయ శాఖ ఈవో వి.శ్రీనివాస బాబు పర్యవేక్షణలో చెక్క వారి పొంగళ్ళు, గావు పోతురాజుల విన్యాసాలు మొదలగు కార్యక్రమాలు మంగళవారం వైభవంగా నిర్వహించారు. బుధవారం గురువారం జరిగే కార్యక్రమాలు వైభవంగా జరుగుతాయని భక్తులెల్లదురు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు అందుకొని స్వామివారి కృపకు పాత్రులు అవుతారని ఈ శ్రీనివాస బాబు తెలియజేశారు. అన్నదాన సత్రాల్లో అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## చెవిటి, మూగ విద్యార్థుల ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఎస్.కె.ఆర్ బధిరుల ఆశ్రమ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరం వరకు ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 6 నుండి 18 సం.ఎలోపు వయసు కలిగిన చెవిటి, మూగ(బధిరులు) పుట్టుక నుంచి మాటలు సరిగా రానివారు. వీరికి 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రత్యేక విద్యతో పాటు ఆధునిక పరికరాలతో స్పీచ్ థెరపి, మిషన్ ద్వారా మాటలు నేర్పించడం, ఆడిటర్ ట్రైనింగ్ ద్వారా వివిధ రకములైన శబ్దములను గుర్తుపట్టేలా శిక్షణ ఇవ్వడం, హియరింగ్ మిషన్ శ్రవణ యంత్రాల ద్వారా ప్రత్యేక క్లాసులు నిర్వహించడం, గ్రూప్ హియరింగ్ సిస్టం ద్వారా ఒకేసారి 8 మందికి శిక్షణ ఇవ్వడం ద్వారా మాటలు నేర్పించబడును. డాక్టర్స్ స్పీచ్ (యు.ఎస్.ఏలో ఉపయోగించే) ద్వారా వాయిస్ శబ్దం డెవలప్ చేయుట, కంప్యూటర్స్ ద్వారా డిజిటల్ విద్య నేర్పించబడును. పాఠశాలలో చేర్చుకునే ముందు వారిని పరీక్షించి వారి తెలివితేటలను బట్టి 1వ తరగతి నుండి 10వ తరగతి లోపు చేర్చుకోబడును.వీటితోపాటు ఒకే విషయంలో వివిధ రకాలైన ఫోటో ల్యామినేషన్,కవర్ల తయారీ,కొవ్వొత్తుల తయారు, ఫినాయిల్,బుక్ బైండింగ్ మొదలగు వాటియందు శిక్షణ ఇవ్వబడును.రాష్ట్రంలో ఏ జిల్లా నివాసులైన దరఖాస్తులు పంపవచ్చని కోరారు.అభ్యర్థులకు ఉచిత విద్య బాల బాలికలకు ప్రత్యేక హాస్టల్ వసతి సౌకర్యం ఉందన్నారు.అభ్యర్థులు వారి పూర్తి బయోడేటాతో తమ దరఖాస్తులను జూన్ 12వ తేదీ లోపు పంపాలన్నారు. మరిన్నివివరాలకు 08592-272730, 9440336730, 9505060361ను సంప్రదించగలరు. ప్రవేశ సమయంలో సమర్పించవలసిన వివరం సర్టిఫికెట్ వైద్య ధ్రువీకరణ పత్రం, నాలుగు పాస్ ఫోటోలు, కుల ధ్రువీకరణ పత్రం, ఇప్పటికీ సాధారణ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న వారి సంబంధిత బదిలీ పత్రం, చిరునామా ప్రిన్సిపాల్, ఎస్.కే.ఆర్ బధిరుల ఆశ్రమ పాఠశాల, కొత్త ఆర్టీసీ బస్ స్టేషన్ వెనుక, చీమకుర్తి-523226 ,ప్రకాశం జిల్లాకు పంపించాలన్నారు.

## కౌంటింగ్ ఏజెంట్లు ఫారం-18 దరఖాస్తు చేసుకోవాలి



కొండపి, మేజర్‌న్యూస్: జూన్ 4వ తేది జరగనున్న ఎన్నికల ఓట్ల లెక్కింపుకు హాజరయే ఏజెంట్‌లు (కౌంటింగ్ ఏజెంట్లు) ఫారం - 18ని రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు చేసుకోవలని ఆర్‌వో ఆరవ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక ఆర్‌వో కార్యాలయంలో ఆర్‌వో ఎన్నికలో పోటీ చేసిన అభ్యర్థుల తో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవిఎం మిషన్లు భద్ర పరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడు అంచెల భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లను సైతం స్ట్రాంగ్ రూమ్‌లో భద్ర పరచడం జరిగిందన్నారు. దానికి కూడా పటిష్ట మైన భద్రత ఏర్పాటు చేశామన్నారు. అలాగే జూన్ 4న రైజ్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించే కౌంటింగ్ ఏర్పాట్లు గురించి చర్చించారు. పోటీలో నిలిచిన అభ్యర్థితో పాటు ఎంత మందిని కేంద్రంలోనికి అనుమతిస్తారు. ఎవరెవరిని అనుమతిస్తారు. అనే విషయాలు చర్చించారు. కౌంటింగ్ ఏజెంట్లుగా హాజరయే ప్రతి ఒకరు తప్పనిసరిగా ఫారం - 18 దరఖాస్తు చేసుకుంటే దాని ని ఆర్. వో ధ్రువీకరించడం జరుగుందన్నారు. కౌంటింగ్ కేంద్రం లోనికి హాజరయే ప్రతి ఒక్కరు తప్పని సరిగా ఐడి కార్డు కలిగి ఉండాలన్నారు. వారితో పాటు సెల్ ఫోన్లు కౌంటింగ్ కేంద్రంలోనికి అనుమతించరని చెప్పారు. ఖచ్చితంగా ఎన్నికల నిబంధనలు పాటించాలని ఆర్‌వో తెలియజేశారు. కార్యక్రమంలో ఆయనతో పాటు ఏఈ ఆర్‌వో కిరణ్ కుమార్ ఉన్నారు.

## ఉపాధిహామీ కూలీలకు పలుగు, పార ఇవ్వాలి: కె. జి. మస్తాన్



కొండపి, మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు ప్రభుత్వం పలుగు, పార ఇవ్వాలని వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కె.జి.మస్తాన్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండలంలోని మూగచింతల గ్రామంలో నక్క వాగులకుంటలో జరుగుతున్న ఉపాధి హామీ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా మస్తాన్ మాట్లాడుతూ ఉపాధి కూలీలకు టెంటు, బుట్ట పలుగు పారా, మెడికల్ కిట్టు మజ్జిగ పంపిణీ చేయాలని కోరారు. మండుటెండల్లో పనిచేస్తున్న కూలీలకు కనీసం టెంట్ లేకతెచ్చుకొన్న మంచినీళ్లు వేడెక్కుతున్నాయన్నారు. అదే విధంగా కూలీలకు వాళ్లు పని చేసిన దాని వేతనం తాలూకు పే స్లిప్పులు ఇవ్వాలన్నారు. సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తుందని ఆరోపంచారు. ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన అన్నారు. సమస్యలు పరిష్కరించుకుండా ఉంటే పోరాటం ఉధృతం చేస్తావని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కనుక ప్రభుత్వం వెంటనే స్పందించి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో హరిబాబు, రాము అగ్గిరాజు, సునీత, వెంకాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం




చీరాల, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బిల్లు రూపంలో తీసుకువచ్చిన భూ హక్కు చట్టం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా ఉందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ అన్నారు. స్థానిక సీనియర్ సిటిజన్ కార్యాలయం లో మంగళవారం భూహక్కు చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బత్తుల శామ్యూల్ మాట్లాడుతూ భూ హక్కు చట్టం అమలు అయితే సామాన్య మానవుడుకి న్యాయం జరగకపోగా అన్యాయం జరిగే అవకాశం ఉందని అన్నారు. న్యాయ పరిధిలోని అంశాలపై రాజకీయ జోక్యం ఎక్కువగా ఉండే అవకాశం ఉందని, ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుందన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను మెజార్టీ ప్రజలు వ్యతిరేఖిస్తున్నారని, చట్టంలోని లోపాలు సమీక్ష చేసి ప్రజలకు, భూమి హక్కుదారులకు నిష్పక్షపాతంగా పూర్తి న్యాయం అందించే విధంగా చట్టంలో మార్పులు చేసిన అనంతరం ప్రభుత్వం మార్చిన చట్టాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్ళి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో న్యాయవాదులు హేమసుందర్‌రావు, అంబటి పుష్పరాజు, డాక్టర్ మాచర్ల మోహన రావు, విశ్రాంత తహశీల్దార్ కోటేశ్వరరావు, ఊటుకూరి వెంకటేశ్వర్లు, కట్టా రాజ్ వినయ్ కుమార్, మేడ వెంకటరావు, ఎం వసంతరావు, గాదె హరిహరరావు, గజవల్లి శ్రీనివాసరావు, గూడూరు శివరాం ప్రసాద్, సూర్యప్రకాష్‌రావు, ఎల్లమందారెడ్డి, మునిరుల్లాఖాన్, జయరామిరెడ్డి, రామేశ్వరకుమార్, మణిబాబు, శర్మ, మల్లి, రామ్ మనోహార్ లోహియా తదితరులు పాల్గొన్నారు.

## ఆట, పాటలతో విద్యార్థులో జోష్

కొండపి, మేజర్‌న్యూస్: ప్రతి రోజు విద్యార్థులు ఆట, పాటలతో ఫుల్ జోష్‌లో మునిగి పోతున్నారు. స్థానిక గ్రంథాలయంలో ఈ నెల 15వ తేది నుంచి వేసవి శిక్షణ శిబిరం (సమ్మర్ క్యాంపు) గ్రంథపాలకుడు



బీ.కోటేశ్వరరావు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి రోజు పిల్లలు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గ్రంథాలయంలో ఆట, పాటలతో ఖుషి గా గడుపుతున్నారు. విద్యార్థులకు గ్రంథపాలకుడు ప్రతి రోజు రక రకాల ఆట, పాటలు, క్విజ్, చిత్ర లేఖనం, కుర్చీలాట వంటివి నిర్వహించడం జరిగింది. అనంతరం వారికి రక రకాల తినుబండారాలను ప్రతి రోజు ఫలహారంగా అందిస్తున్నారు. దాంతో గ్రంథాలయంలో విద్యార్థులు ఆనందంగా గడుపుతున్నారు. ఎండల్లో విద్యార్థులు ఆట, పాటల పేరుతో గాలికి తిరగ కుండా, గ్రంథాలయంలో గడపడం వారి తల్లి దండ్రుల్లో సైతం ఆనందాన్ని నింపింది. దాంతో తల్లిదండ్రులు సైతం కార్యక్రమాన్ని అభినందిస్తున్నారు.

## పేదోళ్ల ఆరోగ్యానికి కామాక్షి కేర్ భరోసా

చీరాల, మేజర్ న్యూస్: శ్రీకామాక్షి కేర్ హాస్పటల్ పేదోడి ఆరోగ్యానికి భరోసా ఇస్తుందని హాస్పటల్ అధినేత తాడివలస దేవరాజు అన్నారు. హాస్పటల్ ఆవరణంలో మంగళవారం ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గవిని లక్ష్మీ నారాయణ మరియు కృష్ణారావులు



మాట్లాడుతూ వారికోస్ వేయిన్స్, హెర్నియా, కిడ్నీ స్టోన్, సెక్స్ సమస్యలకు సంబంధించి 72 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, బాధితులకు అవసరమైన సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం తాడివలస దేవరాజు మాట్లాడుతూ అన్ని రకాల ఎముకల, జనరల్, లాప్రోస్కోపి, కిడ్నీలో రాళ్ళు, చెవి, ముక్కు, గొంతు తదితర ఆపరేషన్లకు ఆరోగ్య శ్రీ ద్వారా శ్రీకామాక్షి కేర్ హాస్పటల్ లో శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో షుగర్ స్పెషలిస్ట్ డాక్టర్ జి నవీన్, డాక్టర్ తాడివలస కుమార్, జీఎం తాడివలస సురేష్ మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నీతి కథలతో కూడిన విజ్ఞానం

చీరాల, మేజర్ న్యూస్: గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతులలో భాగంగా నీతి కథలతో కూడిన విజ్ఞానాన్ని అందిస్తున్నామని గ్రంథపాలకురాలు డి ధనమ్మ గుర్తు చేశారు. స్థానిక గ్రంథాలయంలో మంగళవారం విద్యార్థులకు నీతి కథలతో పాటు విజ్ఞానాన్ని పెంపొందించే పోటీ తత్వాన్ని బోధించారు. ఈ సందర్భంగా విద్యార్థు లకు చిత్రలేఖన పోటీలు నిర్వహించగా 20 మంది విద్యార్థులు పోటీలో పాల్గొన్నారని డి ధనమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాలాజి కుటుంబాన్ని పరామర్శించిన ఆమంచి



చీరాల రూరల్, మేజర్ న్యూస్: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మత్స్యకారుడు బాలాజి కుటుంబాన్ని మాజి శాసన సభ్యుడు అయిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్ పరామర్శించారు. స్థానిక ఏరియా హాస్పటల్‌లో ఉన్న బాలాజి భౌతిక ఖాయాన్ని ఆమంచి కృష్ణమోహన్ మంగళశారం పరిశీలించి, ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భం గా ఆమంచి కృష్ణమోహన్ బాలాజి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## అర్హులందరికి విద్యా దీవెన, వసతి దీవెన పథకం అందేలా చూడాలి

- సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ విజయకృష్ణన్

మార్కాపురం, మేజర్‌న్యూస్: సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ విజయకృష్ణన్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లాలోని డిగ్రీ ఆపై ఉన్న అన్ని కళాశాలలలో చదువుచున్న యస్.సి, ఎస్.టి, బిసి, ఇ.బి.సి, మైనారిటీ విద్యార్థిని, విద్యార్థులకు 2023-24నకు విద్యా దీవెన, వసతి దీవెన పథకంకు సంబందించిన 8 అంశములపై యన్. అరుణ కుమారి సహాయ సాంఘిక సంక్షేమాధికారి మార్కాపురం వారి అధ్యక్షతన వేమన బాలికల డిగ్రీ కళాశాల మార్కాపురం నందు సమావేశం నిర్వహించటం జరిగినది. ఈ సమీక్ష సమావేశం యన్.లక్మ్మా నాయక్ డిప్యూటీ డైరెక్టర్ సాంఘిక సంక్షేమ శాఖ, ప్రకాశం జిల్లా వారిచే నిర్వహించారు. మార్కాపురం డివిజన్ పరిధిలో ఉన్న వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్, వార్డ్ ఎడ్యుకేషనల్ అండ్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ, కళాశాల కోర్డినేటర్స్ నకు క్రింద తెలిపిన విద్యా దీవెన మరియు వసతి దీవెన పథకమునకు సంబంధించిన 8 అంశములకు సంబంధించి అర్హత కలిగిన యస్.సి., ఎస్.టి, బిసి, ఇ.బి.సి, మైనారిటీ విద్యార్థిని విద్యార్థులకు విద్యా దీవెన, వసతి దీవెన లబ్ధి చేకూరే విధంగా దిశ నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో యన్. అమ్మాజీ సహాయ సాంఘిక సంక్షేమాధికారి గిద్దలూరు, బేస్తవారిపేట సాంఘిక సంక్షేమాధికారిణి ఈ. రాజేశ్వరి సహాయ హాజరయ్యారు.

## ఉచిత సమ్మర్ క్యాంప్‌ను ఉపయోగించుకోండి

- ఒంగోలు చిల్డ్రన్ క్లబ్ ప్రతినిధులు పోస్టర్ ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు చిల్డ్రన్ క్లబ్ ఆధ్వర్యంలో మే 25వ తేదీ నుండి జూన్ 1 వరకు 8 రోజులు పాటు ఒంగోలులోని ఎల్‌బిజీ భవన్‌లో సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మంగళవారం ఎల్‌బిజీ భవన్‌లో క్యాంపుకు సంబంధిచిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ క్యాంపులో విద్యార్థులకు ఆటలు, పాటలు, డ్యాన్స్, క్రాఫ్టింగ్, మ్యాజిక్, ఫన్ని మ్యాథ్స్ ఇంకా పలురకాల విజ్ఞానదాయక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ వినియోగించుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 9490300412 నంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వినోద్, జ్యోతి, పి. నరసింహారావు, బాబు, తదితరులు ఉన్నారు.

## వెంకయ్య ఆశ్రమానికి నిత్యావసర సరుకులు పంపిణీ



మార్టూరు, మేజర్‌న్యూస్: వెంకయ్య సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆశ్రమం విజయనగర్ కాలనీ రోటరీ సభ్యులు బొల్లే పల్లి అశ్విని కుమార్ పుట్టినరోజు గరిమిడి శ్రీనివాసరావు, అనిత పెళ్లిరోజు సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు తరుపున 25 కేజీల బియ్యం, 10 కిలోల కందిపప్పు, 5 కేజీల వంటనూనె, 10 కేజీల ఉల్లిపాయలు సహాయం చేయడం జరిగింది. ఎంతో శ్రమకోర్చి నిత్యం పేదవారికి అన్నదానం చేస్తున్న ఆశ్రమం నిర్వాహకులు శివరాజేష్‌ని ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు తరుపున సహాయాన్ని అందించడం జరిగిందని రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు అధ్యక్షులు తాళ్లూరి సాంబ శివరావు అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ ఇంటూరి ఆంజనేయులు కోశాధికారి చెరుకూరి నాగేశ్వరరావు, రోటరీ మాజీ అధ్యక్షులు జాష్టి సాంబశివ రావు ,కొర్రపాటి కాజా రావు, రావి అంకమ్మ చౌదరి, షేక్ కాజా హుస్సేన్, రోటరీ సభ్యులు చెరుకూరి అంజి బాబు, మాదాల సాంబశివరావు, గరిమిడి శ్రీనివాస రావు, డాక్టర్ కొర్ర పాటి లక్ష్మీనారాయణ చౌదరి ఆశ్రమం నిర్వాహకు లు రాజేష్ పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి విద్యా దీవెన, వసతి దీవెన

# లబ్ధి చేకూరేలా చొరవ చూపాలి





- సాంఘిక సంక్షేమ శాఖ డిడి ఎన్.లక్ష్మానాయక్

కనిగిరి, మేజర్‌న్యూస్: డిగ్రీ ఆపై ఉన్న అన్ని కళాశాలలలో చదువుచున్న యస్.సి., ఎస్.టి, బిసి, ఇ.బి.సి, మైనారిటీ విద్యార్థిని విద్యార్థులకు 2023-24 సంవత్సరంకు విద్యా దీవెన, వసతి దీవెన పథకమునకు సంబంధించిన 8 అంశములపై మంగళవారం కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహములో కనిగిరి సహాయ సాంఘిక సంక్షేమాధికారి పి.శివ నాయక్ అధ్యక్షతన సమీక్ష సమావేశము జరిగింది. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ యన్.లక్మ్మా నాయక్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. కనిగిరి రెవిన్యూ డివిజన్ పరిధిలో ఉన్న వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్, వార్డ్ ఎడ్యుకేషనల్ అండ్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీలు, కళాశాల కోర్డినేటర్స్‌కు పలు సూచనలు చేశారు. విద్యాదీవెన, వసతి దీవెన పథకమునకు సంబంధించిన అంశములకు సంబంధించి అర్హత కలిగిన యస్.సి, ఎస్.టి, బిసి, ఇ.బి.సి, మైనారిటీ విద్యార్థిని విద్యార్థులకు విద్యా దీవెన, వసతి దీవెన లబ్ధి చేకూరే విధంగా దిశ నిర్దేశం చేశారు. విద్యా దీవెన, వసతి దీవెనకు సంబంధించి జాయింట్ ఖాతాలను ఇప్పటివరకు అప్డేట్ కాని విద్యార్థిని, విద్యార్థుల ఖాతాలను అప్డేట్ చేయాలని ఆదేశించారు. 2019-20 విద్యా సంవత్సరమునకు సంబంధించి విడుదలైన విద్యా దీవెన నగదును సంబంధిత కళాశాలలకు జమచేయని వారి తల్లులకు ఖాతాలకు సంబంధించి నవశకం లాగిన్ నుండి డౌన్లోడ్ చేసిన నోటిస్ లను వారికి అందజేసి లాగిన్ నందు అప్డేట్ చేయాలన్నారు.గడిచిన త్రైమాసికం వరకు విడుదలైన నిధులను కళాశాలలకు చెల్లించని తల్లులు ఫీజు కళాశాలలకు చెల్లించు విధముగా కౌన్సిలింగ్ నిర్వహించి నవశకం లాగిన్ నందు అప్డేట్ చేయాలని తెలిపారు .2023-24 విద్యా సంవత్సరమునకు సంబంధించి 5 స్టెప్స్ వెరిఫికేషన్ పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి కారణాలను నవశకం లాగిన్ నందు అప్డేట్ చేయవలనీ సూచించారు. 2022-23 విద్యా సంవత్సరమునకు సంబంధించి నాల్గవ త్రైమాసికం కళాశాలలకు ఫీజు చెల్లించని తల్లుల వివరములను సెక్రటేరియట్ నవశకం లాగిన్ నందు అప్డేట్ చేయాలన్నారు. యస్.పి.సి.ఐ పెండింగ్ ఉన్న యస్.సి విద్యార్థుల ఆధార్ నెంబర్ ను బ్యాంకు ఖాతాకుఅనుసందానం చేయించాలన్నారు. అన్ని అంశములకు సంబంధించి త్వరితగతిన నిర్ణీత సమయంలో అప్డేట్ చేయని అధికారులపై శాఖపరమైన చర్యలను తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు. దర్శి సహాయ సాంఘిక సంక్షేమాధికారి షేక్ రభియా బేగం పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

వేమూరు(భట్టిప్రోలు),మేజర్ న్యూస్: మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతిని వేమూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమూరులో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి తాడికొండ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్వర్గీయ రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. టెక్నాలజీ పరంగా దేశం గర్వించదగ్గ రీతిలో రాజీవ్ గాంధీ పనిచేశారన్నారు.నేటి రాజకీయ నాయకులు రాజీవ్ గాంధీని ఆదర్శంగా తీసుకుని రాజకీయాల్లో ముందుకు సాగాలని, దేశ ప్రతిష్టను పెంచే విధంగా పనిచేయాలని సూచించారు.నివాళులర్పించిన వారిలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు



యార్లగడ్డ గోపి,భట్టిప్రోలు టౌన్ ప్రెసిడెంట్ గౌస్ బేగ్,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలబాట అభివృద్ధికి తోడ్పడాలి



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: బాలబాట కోఆర్డినేటర్లు బాలబాట కార్యక్రమాల నిర్వహణకు తోడ్పడాలని కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ ఎం శ్రీనివాసరావు తెలియజేశారు.మంగళవారం వేమూరు అంబేద్కర్ బాలబాట సెంటర్లో బాలబాట కార్యకర్తల నెలవారీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాస రావు మాట్లాడుతూ కార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో బాలబాట కార్యక్రమాల ద్వారా పేద దళిత విద్యార్థులకు విద్యనందించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు గుర్తు చేశారు.బాలబాట కోఆర్డినేటర్లు ఆయా సెంటర్లో బాలబాట కార్యక్రమాలు తప్పనిసరి నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్లకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్డ్స్ సంస్థ ప్రతినిధులు కార్యకర్తలు ఉన్నారు.

## రౌడీ షీటర్ హత్య కేసులో ముద్దాయిలు అరెస్ట్

రేపల్లె మేజర్ న్యూస్: ఇటీవల కాలంలో నియోజకవర్గంలో సంచలన రేఖ ఎంత ఇచ్చిన హత్య కేసులో ప్రధాన ముద్దాయిలను అరెస్టు చేసినట్లు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. నజీర్ బేగ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రేపల్లె మండలం గుడ్డికాయలంక గ్రామానికి చెందిన యరగళ్ళ వెంకటసుబ్బారావు అనే రౌడీ షీటర్ అ ఇటీవల కాలంలో రేపల్లె కు చెందిన విశ్వనాథపల్లి రామ్ ప్రసాద్, బేతపూడికి చెందిన బడుగు ఆదర్శ్ అను అతను జగనన్న కాలని ప్రక్కన గల ఖాళి ప్లాట్స్ లో పాత గొడవలు మనస్సులో పెట్టుకుని కత్తులతో నరికి చంపినట్లుగా తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రేపల్లె డియస్పి టి మురళీకృష్ణ సూచనల మేరకు దర్యాప్తు చేపట్టి ప్రధాన ముద్దాయిలనుఅరెస్ట్ చేసినట్లు సిఐ తెలిపారు.మృతుని పై, విశ్వనాథపల్లి రామ్ ప్రసాద్ పై రేపల్లె పోలీస్ స్టేషన్ లో రౌడీ షీట్ లు ఉన్నవని తెలిపారు. వీరిద్దరికీ చిన్న చిన్న గొడవలు, మనస్పర్థలు ఉన్నవి. విశ్వనాథపల్లి రామ్ ప్రసాద్ కు అనుకూలముగా బడుగు ఆదర్శ్ కుడా గత కొంత కాలముగా తిరుగుతూ మృతుని తో గొడవలు పడుతూ ఉన్నారు. అలాగే మృతుడు, రామ్ ప్రసాద్ భార్య తో కుడా అక్రమ సంబందము పెట్టుకున్నాడు అనే కారణము వలన మృతుడిని కత్తులతో నరికి చంపి మొండము నుండి తలను వేరు చేసి ప్రక్కనే ఉన్న గోడ ప్రక్కన పడవేసినట్లు విచారణ లో తేలింది అన్నారు. నేరము జరిగిన వెంటనే స్పందించి అతి త్వరలోనే ముద్దాయి లను అరెస్ట్ చేసిన, రేపల్లె డియస్పి టి మురళీకృష్ణ ని, రేపల్లె పోలీస్ స్టేషన్ సి.ఐ నజీర్ బేగ్ ని, సిబ్బంది ని ఎస్పీ వకుల్ జిందాల్ అబినంచినారు.

## త్వరలో ఎస్సీ ఎస్టీ జర్నలిస్టు పిల్లలకు నోట్ బుక్స్ పంపిణీ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎస్సీ ఎస్టీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న ఎస్సీ ఎస్టీ జర్నలిస్టుల పిల్లలకు ఉచితంగా నోటు బుక్సను పంపిణీ చేయుటకు అసోసియేషన్ నిర్ణయించింది. ఈ మేరకు ఒంగోలు నగరంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ సోదరులు వారి వారి పిల్లల పేర్లు, తరగతి వివరాలను నమోదు చేసుకోవాల్సిందిగా మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. నేటి నుండి ఈ నెలాఖరు వరకు విద్యార్థుల పేర్ల నమోదుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. విద్యార్థుల పేర్ల నమోదుకు సెల్ నంబర్లు 9182095153, 9000451933లను సంప్రదించి నమోదు చేసుకోవాల్సిందిగా అసోసియేషన్ కోరడమైయ్యింది. నమోదు ప్రక్రియ ముగిసిన తర్వాత నోట్ బుక్స్ పంపిణీ తేదీని అసోసియేషన్ ప్రకటించనున్నట్లు అధ్యక్షులు గేరా అజయ్ బాబు తెలియజేశారు.

## నేటి నుంచి శ్రీ గుండీ పార్వతీ అమ్మవారి తిరునాళ్లు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులో ని రుద్ర భూమిలో వెలసియున్న శ్రీ గుండీ పార్వతి అమ్మవారి దేవాలయ నిర్మాణ పదవ వార్షికోత్సవం బుధ,గురువు వారాలలో జరుగుతాయని శ్రీ గుండి పార్వతి అమ్మవారి సేవాకాపు సంఘం సభ్యులు మంగళవారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం ఉదయం అమ్మవారికి అభిషేకాలు,ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కుంకుమ పూజ జరుగుతుందన్నారు. మధ్యాహ్నంగం 11 లకుఅమ్మ వారికి మొక్కుబడులు,పసుపు బళ్ల ఊరేగింపు పుర వీధులలో నిర్వహిస్తారన్నారు.గురువారం ఉదయం అమ్మవారికి సద్ది నైవేద్యాలు,పసుపు బండ్లతో గ్రామోత్సవం,సాయంత్రం విద్యుత్ దీపాలతో అలంకరించిన ప్రభలు గుడి దగ్గర సాంస్కృతిక



కార్యక్రమాలు ఏర్పాటు చేయ బ డతాయన్నారు. ఈ రెండు రోజుల కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాల్సిందిగా దేవస్థాన ఉత్సవ కాపు సంఘ కమిటీ సభ్యులు కోరారు.

## 23న మాగుంట ఒంగోలుకు రాక



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈనెల 23వ తేదీన ఎన్డీయే కూటమి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి ఒంగోలు నగరానికి రానున్నట్లు మాగుంట కార్యాలయం నుండి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 8 గంటలకు నగరంలోని రామ్ నగర్ రెండోలైన్‌లోని మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. 11కి స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1 గంటకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 5 గంటలకు ఒంగోలులో స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు. సాయంత్రం 6కి మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు.
నోట్ : డిఎస్సీ - 0002 నంబరు ఫోటోను వాడుకోగలరు

## తెలంగాణ మంత్రి కొండా సురేఖను కలిసిన శ్రీపతి సతీష్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : తెలంగాణ అటవీ శాఖ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను ఏపి కాంగ్రెస్ అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్ మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని ఆమె కార్యాలయంలో కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఇరువురి పలు విషయాలు మాట్లాడుకున్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎవ్వరూ అధైర్యపడాల్సిన అసవరం లేదన్నారు. కేంద్రంలో కాంగ్రెస్తుందని, ఏపిలో కూడా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తామంతా మీ వెంట ఉంటామని మంత్రి భరోసా ఇచ్చినట్లు సతీష్ తెలియజేశారు. త్వరలో కొండా సురేఖమ్మ సేవా సమితి స్థాపించి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని సతీష్ తెలిపారు. గత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో వరంగల్‌లో శ్రీపతి సతీష్ బృందం సురేఖమ్మ గెలుపుకు తీవ్రంగా ప్రచారం నిర్వహించిన దానికి సురేఖమ్మ శ్రీపతి సతీష్‌కి కృతజ్ఞతలు పేర్కొన్నారు.

## గురు బాబు కుటుంబానికి అండగా ఉంటాం

**- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి**



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు వెంకటాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు జంపాల గురుబాబు (28), అను వ్యక్తి ఈ నెల 18వ తేదీన కొన్ని అనివార్య కారణాలతో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులు ను ఎన్. డి. ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మంగళవారం కలిశారు. అద్యేర్య పడొవద్దని రాష్ట్ర పార్టీ తో పాటు తాము కూడా అండగా ఉంటామని భరోసా కల్పించారు. మృతుని భార్య శ్రావణి ని ఆమె కూతురు వెంకట గురు ఆధ్య (7నెలల పాప) వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని ఇస్తూ,మీకు, మీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ, నేను ఎప్పుడు అండగా ఉంటామని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. ఆమెతో పాటు గ్రామ టిడిపి నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



# అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు

- ఘర్షణలకు పాల్పడే వ్యక్తులపై రౌడీ షీట్ తెరుస్తాం
- కౌంటింగ్ రోజున 144 సెక్షన్ అమలు
- చీరాల 1టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎఎస్పీ విఠలేశ్వర్




బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ చీరాల 1టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిర్వహించిన విలేకరుల సమావేశంలో అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మార్గదర్శకంలో జిల్లా పోలీస్ యంత్రాంగం నిష్పక్షపాతంగా, నిబద్ధతతో విధు ఓలు నిర్వహిస్తుందన్నారు. చీరాల నియోజకవర్గం పరిధిలో ఎన్నికల రోజు, తదనంతరం చోటుచేసుకున్న ఘర్షణలు, వివాదాలపై కేసులు నమోదు చేయడం జరిగిందని, వాటిని నిష్పక్షపాతంగా విచారించి ఘర్షణలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రజాశాంతికి భంగం కలిగిస్తూ, విద్వేషాలు రెచ్చగొడుతూ, ఘర్షణలకు పాల్పడే వారిని ఉపేక్షించబోమని, వారు ఎంతటి వారైనా సరే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. జూన్ 4న జరగనున్న ఎన్నికల కౌంటింగ్ సమయంలో, తదుపరి ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సమస్యాత్మక ప్రాంతాలలో, గ్రామాలలో ఇప్పటికే పోలీస్ పికెట్‌లను నిర్వహించడం జరుగుతుందన్నారు. రౌడీలను, పాత నేరస్తులను, ఘర్షణలకు పాల్పడానికి అవకాశం ఉన్న వారిని ఇప్పటికే బైండోవర్ చేయడం జరిగిందన్నారు. కౌంటింగ్ రోజున జిల్లా వ్యాప్తంగా సెక్షన్ 144 సి.ఆర్.పి.సి, సెక్షన్ 30 ఏపీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుంది, కనుక గెలుపొందిన అభ్యర్థులు ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించడానికి అనుమతి లేదన్నారు. బాణాసంచా కాల్చరాదని, ఇప్పటికే బాణాసంచా విక్రయించరాదని బాణాసంచా తయారీదారులకు, బాణాసంచా నిలువ ఉంచే గూడెం యజమానులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా జిల్లాలోని పెట్రోల్ బంకులలో ఎవరూ కూడా పెట్రోల్, డీజిల్ లూజ్ లో విక్రయించరాదని, పెట్రోల్ బంకులకు ఆదేశా లు జారీ చేశామన్నారు. రాజకీయాలలో గెలుపో టములు సహజమేనని, అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించి నడుచుకోవాలని, ప్రజలు కూడా సంయమనంతో వ్యవహరించాలని సూచించారు. ఎవరైనా ప్రజలను రెచ్చగొట్టే విధంగా వ్యా ఖ్యలు చేసిన, కవ్వింపులకు పాల్పడిన, ఘర్షణలకు, గొడవలకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో చీరాల 1 టౌన్ ఇన్స్పెక్టర్ పి.శేషగిరిరావు, చీరాల 2 టౌన్ ఇన్స్పెక్టర్ కె.సోమశేఖర్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గొట్టిపాటి లక్ష్మిని కలిసిన గ్రామాల నాయకులు





దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గం పరిధిలోని పలు గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఆమె భర్త డాక్టర్ లలిత్ సాగర్‌ను దర్శిలోని ఆమె నివాసం వద్ద మర్యాద పూర్వకంగా కలిశారు. ముండ్లమూరు మండలంలోని పోలవరం, ముండ్లమూరు, పులిపాడు గ్రామాల లకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిని కలిశారు. పోలవరం గ్రామానికి చెందిన మున్నంగి మురళీ, రావేళ్ల వెంకటేశ్వర్లు, సన్నెబోయిన వెంకట రావు, వల్లెపు రాయుడు, జాన్, సురేష్, నాంబూరి లాజర్, పరుచూరి కుటంబ రావు, మున్నంగి థామస్, ఆనంద రావు, తదితరులు కలిశారు. ముండ్లమూరు గ్రామానికి చెందిన బేతపూడి రామారావు, మాజీ సర్పంచ్ బ్రాహ్మశ్వ రరావు, రామయ్య, రాగిపింది నాగేశ్వర రెడ్డి తదితరులు కలిశారు. పులిపాడు గ్రామానికి చెందిన గుద్దేటి చిన్న నారాయణ రెడ్డి తన అనుచరులుతో కలిసి డాక్టర్ గొట్టిపాటిని కలిశారు. అనంతరం డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆమె భర్త లలిత్ సాగర్‌ను పూల మాల, శాలువాతో ఘనంగా సన్మానించారు.

## రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికే ర్యాలీకి అనుమతి

బాపట్ల, మేజర్‌న్యూస్: అఖిల భారత అగ్ని వీర్ వాయు (మ్యుజీషియన్) నియామక ర్యాలీకి అర్హత కలిగిన అనగా 02.01.2004 నుండి 02.07.2007 మధ్యన జన్మించిన ఆసక్తి కలిగిన అవివాహిత పురుషులు, స్త్రీలు దరఖాస్తు చేసుకొనవచ్చును అని బాపట్ల కలెక్టర్ పి. రంజిత్ బాషా సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అగ్నివీర్ వాయు (మ్యుజీషియన్) నియామక ర్యాలీ కి సంబంధించి నియామక ప్రక్రియ కాన్పూర్, బెంగుళూరు లో జరుగుతుందన్నారు. అర్హులైన వారి నుంచి ఆన్ లైన్ ద్వారా హెచ్ టి టి పి ఎస్://ఏ జి ఎన్ ఐ పి ఏ టి హెచ్ వి ఏ వై యు. సి డి ఏ సి. ఐ ఎన్ పోర్టల్ నందు లేదా బాపట్ల జిల్లా పోర్టల్ అయిన హెచ్ టి టి పి ఎస్: బి ఎ పి ఎ టి ఎల్ ఎ. ఏపీ. జి ఓ వి. ఐ ఎన్ నందు దరఖాస్తు చేసుకొనుటకు లింకు ఇవ్వబడినదని తేది: 22.05.2024 నుండి తేది: 05.06.2024 వరకు తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకొనవచ్చును. రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులకు మాత్రమే ఈ ర్యాలీలో ప్రవేశమునకు అనుమతి ఉంటుందన్నారు. అభ్యర్థులకు కేటాయించిన తేది, సమయం, వేదిక తాత్కాలిక అడ్మిట్ కార్డులో ఉంటుందన్నారు. యువతీ,యువకులు గమనించగలరని కలెక్టరు సూచించినారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఈనెల 22వ తేది ఉదయం 8 గంటలనుండి 12 గంటల వరకు 33కెవి లైన్ మరమ్మత్తుల కారణంగా చీమకుర్తి, నాయుడుపాలెం, పల్లమల్లి సబ్ స్టేషన్ పరిదిలోని చీమకుర్తి పట్టణం, పరిశ్రమలు, నాయుడుపాలెం, పల్లామల్లి, బండ్లమూడి, తొర్ర గుడిపాడు, ఎర్రగుడిపాడు, మంచికలపాడు, గాడిపార్తివారపాలెం, కేవీపాలెం, గోనుగుంట, పిడతలపూడి, రామచంద్రపురం, గుడిపూడివారిపాలెం గ్రామాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఉండదు. వినియోగదారులు సహకరించగలరని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఏపీసీపీడీసీల్, చీమకుర్తి ఒక ప్రకటనలో తెలియచేశారు.

## పంట నమోదు చేయించుకోండి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: 2023-24 సంవత్సరానికి సంబందించి రబీ సీజన్ అందు వర్షపాతం, తేమ శాతం మొదలగు కొలమానాలు ఆధారంగా కరువు మండలంగా మండలని ప్రభుత్వం ప్రకటించిందని ఎఓ యం.డి ఫరుక్ తెలిపారు. రబీ సీజన్‌లో సాగు చేసి, పంట నమోదు చేయించిన శనగ, పెసర, మినుము, జొన్న పంటలు ఎక్కడైనా 33శాతం కంటే దిగుబడి వచ్చిన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన 33 కాలమ్స్‌లో నమోదు చేయించుకోవాలని కోరారు. అదే విధముగా 2024 ఖరీఫ్ సీజన్‌కు సంబందించి పచ్చి రొట్టె విత్తనాలును 50శాతం సబ్సిడీపై అందిస్తున్నట్లు ఎఓ తెలిపారు. ఈ అవకాశంను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ముగిసిన లక్ష్మీనరసింహస్వామి జయంతి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన వెలిగండ్ల పాలేటి నది ఒడ్డున తాంబూద్భవ నరసింహస్వామి దేవస్థానం మంగళవారం వైభవంగా మూసింది. భక్తులు వేలమంది లక్ష్మీ నరసింహ స్వామి దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కమిటీ వారు వచ్చిన భక్తులకు వడపప్పు, పానకం పంపిణీ చేశారు. భక్తులు లక్ష్మీ నరసింహ స్వామిని ఎంతో దైవంగా చూస్తూ వెలిగండ్లలో ప్రత్యేకంగా భజన నిర్వహించారు. దేవాలయాన్ని మిరుమిట్లు గొలిపే కాంతులతో అలంకరించారు. గ్రామస్తులు కూడా వచ్చి దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.